క్లుప్తంగా

బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



కార్యక్రమానికి హాజరైన ప్రజలు

రిపబ్లిక్ డే సందర్భంగా నగరంలోని 20, 21 వార్డులలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సుకుమార్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కర్నూలు

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘాల నాయకులు

కర్నూలు(సెంట్రల్): మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్న సమయంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ నాయకులు పి.రామచంద్రయ్య, నరసింహులు డిమాండ్ చేశారు. గురువారం ప్రధాని వైఖరికి నిరసనగా అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు పోరు బాట పట్టారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట జరిగన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. వెంటనే ప్రధానమంత్రి స్పందించి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ చట్టాల ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. లకీంపూర్ ఖేర్ ఘటనకు బాధ్యుడైన అప్పటి కేంద్రమంత్రి కుమారుడిని చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జి.రామకృష్ణ, కె.జగన్నాథం, విశ్వనాథ్‌రెడ్డి, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పాదయాత్రలు

కర్నూలు(సెంట్రల్): మహాత్మా గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్రలను ప్రారంభించినట్లు డీసీసీ అధ్యక్షుడు ఎం.సుధాకరబాబు అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయజెండాను ఆవిష్కరించారు. అంతకముందు కొండారెడ్డి బురుజు సమీపంలోని పార్కులో ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో చేయి చేయి కలుపుదాం రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం అనే నినాదంతో పాదయాత్రను డీసీసీ అధ్యక్షుడు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జాన్ విల్సన్, బతుకన్న, సత్యనారాయణ గుప్తా పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న పండితులు

కర్నూలు కల్చరల్: జిల్లాలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. నన్నూరు సర్వస్వతి ఆలయం, కర్నూలు గో సంరక్షణ శాల, ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంతోపాటు పలు విద్యా సంస్థల్లో గురువారం సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు.

గరుడ వాహనంపై శ్రీవారు : సంకల్ బాగ్ హరి హర క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని గరుడ వాహనంపై పుర వీధుల్లో ఊరేగించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ఎస్వీ విజయ మనోహరి పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో గురువారం శ్రీవారాహి అమ్మవారు, శ్రీ రాజ శ్యామల అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం విశేషంగా జరిగింది.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న మేయర్ బీవై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నాయకులు



మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో ఆట మాట పాట కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



కలెక్టరేట్‌పైన జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి



జెడ్పీలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఈఓ జీ నాసరరెడ్డి



డీసీఎంఎస్ జిల్లా కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ శిరోమణి మద్దయ్య



విజయ డెయిరీలో గణతంత్ర వేడుకల్లో డీజీఎం విజయకుమార్



జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న అధ్యక్షుడు నాగేశ్వరరావు

తిరంగా... గర్వంగా

-ఘనంగా గణతంత్ర వేడుకలు -రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



కలెక్టర్ బంగ్లాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.కోటేశ్వరరావు

కర్నూలు నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో గురువారం 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి చోటా అధికారులు, ఆయా పార్టీలు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తిరంగా పతకాన్ని సగర్వంగా ఎగరవేసి వందనం సమర్పించారు. స్వాతంత్య్ర సమర యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి చేసిన త్యాగాలను నెమరువేసుకున్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడటంతోపాటు ప్రతి మదిలో దేశభక్తి భావం ఉప్పొంగింది.

సాక్షి నెట్‌వర్క్: దేశ స్వాతంత్య్రం కోసం పోరాటం చేసిన నాయకుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం మనదే అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హాఫీజ్‌ఖాన్ అన్నారు. స్థానిక రాజీవిహార్ మిలాద్ సెంటర్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం పెద్దలతో కలిసి తివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పదనాన్ని వివరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు తినిపించారు. విద్యుత్ భవన్‌లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం.ఉమాపతి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్‌జేడీ కార్యాలయంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ పద్మజ జెండావిష్కరణ చేశారు.

రాజ్యాంగ ఫలాలు అందరికి అందాలి : మేయర్

భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మేయర్ బీవై రామయ్య అన్నారు. గురువారం స్థానిక బిర్లా కాంపౌండ్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన జాతీయ జెండావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్రం కోసం ఎంతో మంది ప్రాణాలు త్యాగం చేశారని, వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఏ హాఫీజ్‌ఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, పార్టీ నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, నాయకులు సీహెచ్ మద్దయ్య, గోపాల్‌రెడ్డి, ధనుంజయ ఆచారి, కర్నాటి పుల్లారెడ్డి, సత్యం యాదవ్, రాజేశ్వరరెడ్డి, లక్ష్మీ కాంతయ్య, యూనుస్, శివరాం, శ్రీను, చంద్రిక, కేదార్‌నాథ్, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్ముని ఎదుట రంగవల్లి

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గత ఐదేళ్లుగా కర్నూలు కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ముందు యువభారత్ సేవా సమితి అధ్యక్షురాలు సి.రేణుక రంగవల్లులతో తీర్చిదిద్దుతున్నారు. ఈసారి కూడా ఆమె సర్వమత సమ్మేళనానికి గుర్తుగా వేసిన రంగవల్లి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

పెన్షనర్ల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే కాటసాని

పెన్షనర్ల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు అబ్బాస్‌నగర్‌లోని పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విస్తరించిన కార్యాలయ సముదాయాన్ని కూడా ప్రారంభించారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కర్నూలు పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంతరెడ్డి, పల్లె శారదమ్మ, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఏపీఎస్పీ కర్నూలు క్వార్టర్ గార్డ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు ఏపీఎస్పీ కర్నూలు రెండవ పటాలం కమాండెంట్ పి.రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్‌పీవీఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు.

రెండవ పటాలంకు బెస్ట్ కంటింజెంట్ అవార్డు...

విజయవాడ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వివిధ పటాలాల కవాతు ప్రదర్శనలో ఏపీఎస్పీ కర్నూలు రెండవ పటాలంకు బెస్ట్ కంటింజెంట్ అవార్డు దక్కింది. కమాండెంట్ రవిశంకర్ ఆధ్వర్యంలో పరేడ్ కమాండర్ డి.జి.వి.ఆర్.ఎస్.ప్రసాద్ కవాతు ప్రదర్శనలో బెటాలియన్ కంటింజెంట్ సిబ్బంది ద్వితీయ బహుమతి సాధించి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా అవార్డు ట్రోఫీని, రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా నగదు బహుమతిని అందుకున్నట్లు కమాండెంట్ రవిశంకర్ తెలిపారు. కర్నూలు రెండవ బెటాలియన్‌కు కంటింజెంట్ వరుసగా మూడో సారి ట్రోఫీని అందుకోవడం ఆనందంగా ఉందని, కవాతు నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లా వినియోగదారుల కమిషన్ కార్యాలయంలో కమిషన్ అధ్యక్షులు కర్ణం కిషోర్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు ఎస్.నారాయణరెడ్డి, నసీమా కౌసర్, సీనియర్ న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలోజరిగిన వేడుకల్లో అధ్యక్షులు ఎం.ఆర్.కృష్ణ, ప్రధాన కార్యదర్శి కాటం రంగడు, సీనియర్ న్యాయవాదులు వై.జయరాజు, ఎం.సుబ్బయ్య, బి.చంద్రుడు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

కమిషన్ సిబ్బందికి అభినందన

ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే కమెండేషన్ సర్టిఫికెట్ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సిబ్బంది ముగ్గురికి లభించింది. గణతంత్ర వేడుకల్లో భాగంగా నగరంలో జరిగిన కార్యక్రమంలో ఎస్.రాముడు, వి.రవీంద్రనాథ్‌రెడ్డి, డి.రోశన్నలు అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ అధ్యక్షుడు, సభ్యులు వారిని అభినందించారు. జిల్లాలో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలని కోరారు.

జాతీయ నేతల త్యాగం మరువరానిది



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి ఎస్.శ్రీనివాసరావు

జిల్లా కోర్టులో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:30 గంటలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీనివాసరావు, ఇతర న్యాయమూర్తులు ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా జడ్జి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం సహచర న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధుల, జాతీయ నేతల త్యాగం మరువరానిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఎ.శ్రీనివాసకుమార్, ఫ్యామిలీ కోర్టు జడ్జి ప్రతిభాదేవి, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి పాండురంగారెడ్డి, మహిళా కోర్టు జడ్జి జి.భూపాల్‌రెడ్డి, సీబీఐ కోర్టు జడ్జి ఎం.వెంకటరమణ, ఏసీబీ కోర్టు జడ్జి సునీత, సబ్ జడ్జిలు సి.హెచ్.వి.ఎ న్.శ్రీనివాసరావు, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జిలు డి.షర్మిల, టి.జ్యోత్స్నదేవి, కె.భార్గవి, వందన, కల్యాణి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్స్ వెంకట్రామిరెడ్డి, రత్నం, అల్లాబకాష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.కృష్ణ, కాటం రంగడు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుమతులు ప్రదానం చేశారు.



పెన్షనర్ల సంఘం కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



రాయలసీమ యూనివర్సిటీలో జెండా ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ ఆనందరావు



ట్రిపుల్‌ఐటీ డీఎంలో జరిగిన వేడుకల్లో ప్రసంగిస్తున్న డైరెక్టర్ డి.వి.ఎల్.ఎన్.సోమయాజులు



జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో జెండా ఆవిష్కరిస్తున్న సంస్థ చైర్మన్ సుభాస్‌చంద్రబోస్



అటవీ శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సీఎఫ్ రామకృష్ణ తదితరులు



రాజీవిహార్ మిలాద్ సెంటర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారికి మిఠాయి తినిపిస్తున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రామగిడ్డయ్య



జిల్లా సహకార కేంద్రబ్యాంకులో జరిగిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్ పర్సన్ మహలక్ష్మి



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న కోరమాండల్ కంపెనీ మార్కెటింగ్ ఆఫీసర్ శివకుమార్



కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి వందనం సమర్పిస్తున్న చైర్మన్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి



జిల్లా వినియోగదారుల కమిషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కమిషన్ అధ్యక్షుడు కర్ణం కిషోర్‌కుమార్



సంకల్‌బాగ్‌లోని భాష్యం స్కూల్‌లో విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న కంటి వైద్యులు డాక్టర్ పి. సుధాకర్‌రావు



తొలిమహిళా కార్డియాలజిస్టు డాక్టర్ లలితా కుమారికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్



నారాయణ విద్యా సంస్థలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు



కలెక్టరేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు రంగవల్లి వేస్తున్న యువ భారత్ సేవాసమితి అధ్యక్షురాలు రేణుక



పాత బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ లాయర్స్ ఫోరం ప్రతినిధులు



టి.నరసింహయ్య స్మారక గ్రంథాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రజలు

ప్రారంభమైన ఆలయ వార్షికోత్సవాలు

కర్నూలు కల్చరల్: స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో గురువారం నాలుగవ వార్షికోత్సవం, రథ సప్తమి వేడుకలు ప్రారంభమయ్యాయి. గోపూజ, గణపతి పూజ, పంచగవ్య మేళనం, కలశ స్థాపన, దత్తాత్రేయ స్వామికి అభిషేకం, సరస్వతీ పూజలు నిర్వహించారు. ఆలయం మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

ఏపీఎఫ్‌ఆర్‌ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వండి

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.